# శ్రీసత్యనారాయణస్వామి సత్యకథ



# శ్రీ సత్యనారాయణస్వామి సత్య కథ

-: ప్రకాశకులు :-


**ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము**

విశ్వకళ్యాణకారి భవనము

H.No. 11-8-1, సుబ్బరామయ్య స్కూల్ దగ్గర,

విజయవాడ-520 001, ఫోన్. 0866-2564338

అంతర్జాతీయ ముఖ్య కేంద్రము : అబూ పర్వతము, రాజస్థాన్

# శ్రీ సత్యనారాయణస్వామి సత్య కథ

ప్రతులు : 5,000

కవర్ డిజైన్:
కాశీ

లేజర్ టైప్ సెట్టింగ్:
కాశీ డిజిటల్ ఆర్ట్స్,
ఫోన్: 533938
విజయవాడ-11

ముద్రణ:-
స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్,
గాంధీనగరం,
విజయవాడ-3, ఫోన్: 578211

# శ్రీ సత్యనారాయణస్వామి సత్యకథ

భారతదేశమునందు పలువురు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతమును ఆచరించుచున్నారు. అసంఖ్యాక జనులు వ్రతకథను వినుచున్నారు. సత్యనారాయణ వ్రతకథ[1]లో "శ్రీ సత్యనారాయణ వ్రతము దుఃఖశోకములను శాంతింపజేయును. ధనధాన్యములను వృద్ధి పరచును. అన్ని రంగములలోను విజయము చేకూర్చును. ఈ వ్రతము చేసి కథను వినుటవలన మానవుడు సమస్త పాపముల నుండి విముక్తుడగును. ఇహలోకమున సుఖముగ జీవించుటయే గాక వైకుంఠమున దేవపదవిని పొందును. ఇట్లు భూలోకము నందలి దుఃఖములు తొలగును. వ్రతమునాచరించినవారి కోరికల న్నియు తీరును" అని వ్రాయబడినది.

**ఈ కథలో సత్యపరిచయము కాని**
**శ్రీ నారాయణుని జీవన వృత్తాంతము కాని** } **కలదా?**
**శ్రేష్ఠ వ్రత విధానము కాని**

1. ఈ వ్రతకథ స్కాంద పురాణమునందలి రేవాఖండములోని చివరి ఐదు అధ్యాయములలో గలదు. కాని ఇందు వ్రత మహత్మ్యమే వర్ణింపబడినది. ఈ కథ నైమిషారణ్య తీర్థమున సూత మహర్షిచే శౌనకాదిమునులకు వినిపించబడినది. నారదముని భూలోకవాసుల దుఃఖమును జూచి చింతించి దుఃఖ నివారణకు మార్గమును భగవంతుని అడుగగా ఈ వ్రత విధానమును తెలిపినట్లు కలదు.

గోరఖ్ పూర్ గీతా ప్రెస్‌వారు ప్రకటించిన స్కాంద పురాణము (హిందీ అనువాదము)న ఈ కథ స్వీకరింపబడినది.
కాని మూల గ్రంథమున ఈ కథ లేదు.

శ్రీ సత్యనారాయణ వ్రతమునకు, వ్రతకథకు ఇంత మహాత్మ్యము వర్ణించబడినది. దీనిని చూసిన ప్రతియొక్కరు ఈ వ్రతమునుజేసి కథను వినగోరుదురు. ఎందుకనగా ప్రతియొక్కరూ సుఖశాంతులను, ముక్తి జీవన్ముక్తులను, ధనధాన్యములను, విజయ సౌభాగ్యములను కాంక్షింతురు. కాని ఈ వ్రతకథను విని ఇందులో శ్రీ నారాయణుని ఆత్మకథగాని, సత్యస్వరూప పరమాత్మ పరిచయము గాని లేదుకదా! యని ఆశ్చర్యచకితులగుదురు. ఇందులో వ్రతకథ మాత్రమే కలదు. ఏ వ్రతదీక్షను బూనిన పూర్వోక్త సత్ఫలితములను పొందగలమో వివరించలేదు. కాని ఈ వ్రతకథలోని ప్రతి అధ్యాయము నందును, ఈ వ్రతమును చేయ సంకల్పించి కూడ ఎవరు ఈ వ్రతమును జేయరో, లేక వ్రత ప్రసాదమును స్వీకరింపరో అట్టివారికి ఆపదలు, దుఃఖములు ప్రాప్తించునని హెచ్చరింపబడినది.

ఉదాహరణకు ఈ కథలోని మొదటి అధ్యాయమునందు "కాశీపురమునందు శతానందుడను పేద బ్రాహ్మణుడుండెను. అతడు ఆకలి బాధతో భిక్షాటన చేయుచుండెను. భగవంతుడు వృద్ధ బ్రాహ్మణ రూపమున అతనికి ప్రత్యక్షమై శ్రీ సత్యనారాయణ వ్రతమును చేయుమని తెలుపును. అతడా వ్రతమునుజేసి ధనధాన్య సంపదలను, సుఖశాంతులను పొందును. అందువలన అతడు ప్రతినెల ఈ వ్రతమును చేయును. అంత్యమున అతనికి ముక్తి లభించును. రెండవకథలో కట్టెల నమ్ముకొని కష్టజీవనము చేయు ఒక బోయవాడు ఈ వ్రతమును చేసి దారిద్ర్య దుఃఖములనుండి ముక్తుడగును. అంత్యమున వైకుంఠమున దేవపదవిని పొందెనని" వ్రాయబడినది. కానీ వీరు ఏ కథను వినిరో? ఏ వ్రతమును ఎట్లు ఆచరించిరో? వివరింపలేదు.

## కథలో వర్ణింపబడిన వ్రతముచే ఇంతటి ఉన్నత ప్రాప్తి సిద్ధించునా?

నేడు ప్రచారములోనున్న సత్యనారాయణ వ్రతమును చేయుటచే, వ్రతథను వినుటచే ఇంతటి ఉన్నత ప్రాప్తి కలుగునా? యని ఆలోచింపవలసియున్నది. సామాన్యముగ ఈ వ్రతమును చేయువారు నిరాహారులుగనుందురు. చేతిలో పుష్పములను తీసికొని ధ్యానము చేయుదురు. విధిపూర్వకముగ షోడశోపచార పూజ చేయుదురు. పిమ్మట వ్రతకథను విని నైవేద్యము చేసి తీర్థ ప్రసాదములను స్వీకరింతురు. నిశితముగ పరిశీలించిన, అంతటి మహత్వపూర్ణమైన వ్రతము, దీనికి భిన్నమైనదని స్పష్టమగును. కేవలము కొద్దిగంటలు ఆహారమును స్వీకరింపకయుండుట చేతనో లేక ఒక్క దినము నైవేద్యము పెట్టుటచేతనో, మధురమైన పదార్థములను భుజించుటచేతనో, ఆనందముగ కాలము గడుపుట చేతనో, సంపూర్ణ సుఖశాంతులు, ముక్తి-జీవన్ముక్తి లభించు పక్షమున, ఐహిక జీవితమునందుకూడ దారిద్ర్య దుఃఖములు తొలగి సుఖ సంపదలు లభించు పక్షమున, అత్యంత సహజమగు ఈ మార్గమును ఎవరు వదిలిపెట్టగలరు? నాస్తికులు, కమ్యూనిస్టులు, తమ క్రాంతి హింసావాదములను వదలి ఈ వ్రతమును చేసికొనెడివారుకదా! నేడు దేశమంతట దారిద్ర్యము తాండవించు చున్నది. లక్షలకొలది ప్రజలు కూటికి గుడ్డకు దూరమై అలమటించుచున్నారు. కావున ప్రభుత్వమువారు కూడ ఈ వ్రతమును చేసి ప్రజలందరిచే చేయించెడివారు కదా! కాని దేశమున సుఖసంపదలను పెంపొందించు శక్తి, ముక్తి, జీవన్ముక్తుల ప్రాప్తిని కలుగజేయు శక్తి పై పేర్కొనిన వ్రతమునందు లేదు. పరిశీలించి చూచిన, ఈ కథలో సత్యస్వరూప పరమాత్మ పరిచయముగాని, శ్రీ నారాయణుని ఆత్మకథగాని, సత్యమైన వ్రత విధానముగాని వివరింపబడలేదని స్పష్టమగును.

## ఈ కథలో వర్ణింపబడిన వృత్తాంతము ఎంతవరకు సంభవమగును? దాని వాస్తవిక భావమేమి?

సత్యనారాయణ వ్రతకథలో మిక్కిలి పెద్దదగు కథలోనిట్లు వ్రాయబడినది. "సంతతిలేని ఒక వైశ్యుడు తనకు సంతానము కలిగిన ఈ వ్రతమును చేయుదునని సంకల్పించెను. అతనికి ఒక కుమార్తె కలిగెను. కాని అతడు ఈ వ్రతమును చేయక తన కుమార్తె వివాహములో చేయవలెనని తలంచును. కాని ఆ సమయమున కూడ వ్రతమును చేయుట మరచెను. అందువలన సత్యనారాయణునకు కోపము వచ్చెను. ఈ వైశ్యునకు దుఃఖములు కలుగవలెనని శపించెను. అచ్చట రాజభవనమున దొంగతనమగును. భటులు దొంగల వెన్నంటి వచ్చుచుండిరి. దొంగలు వైశ్యుడు అతని అల్లుడు ఉన్న ప్రాంతమునకు వచ్చి అపహరించిన సొమ్ము వదలిపెట్టి తప్పించు కొని పారిపోయిరి. రాజ భటులు ఈ వైశ్యులే దొంగతనము చేసిరని విశ్వసించి రాజు కడకు తీసికొనిపోయిరి. అతని ఆజ్ఞననుసరించి, కారాగృహమున బంధించిరి. ఆ వైశ్యుని భార్య తన భర్తకేదో కీడు సంభవించినదని తలంచి, తన భర్త క్షేమముగా ఇంటికి చేరవలెనని సంకల్పించి సత్యనారాయణ వ్రతమును చేసెను. భగవంతుడు రాజుకు కలలో దర్శనమునొసంగి, "ఈ వైశ్యులిరు వురిని విడిచిపెట్టుము లేనిచో నిన్ను నాశనము చేసెదనని" పలుకును.

రాజు ఆదేశముతో ఆ వైశ్యులిరువురు బంధవిముక్తులై ఓడ కడకు తిరిగివచ్చుచుండిరి. సత్యనారాయణుడు సాధువు రూపమున వచ్చి వారితో, "ఓ వైశ్యులరా! మీ నావలో ఏమున్నది? అని ప్రశ్నించెను."

2. ఈ వ్రత కథయందే, ప్రారంభమున ఏ మానవుడు దయా వంతుడో, నిష్పాపియు, నిర్విరోధియునైయుండునో, అతడు నారాయణ సముడగునని వ్రాయబడినది. వైర భావముతో కాని, కోపముతో కాని ఇతరులకు దుఃఖములను కలిగించుట శ్రీ నారాయణుని స్వభావమగునా?

ఆ వైశ్యుడు "ఏమైనను తీసికొనదలంచితివా? దీనిలో కేవలము ఆకులలములున్నవి" అనెను. ఆ పలుకులను విన్న సాధువు "తథాస్తు" అనెను. వెంటనే ఆ వైశ్యుని నావలోని బంగారము, ధనము, ఆకులు తీగలుగ మారి ఓడ తేలిక అయ్యెను. వైశ్యుడు పశ్చాత్తాపముచెంది సాధువేషధారిని సమీపించి, మిక్కిలి బాధపడెను. అప్పుడు సాధు రూపములోనున్న సత్యనారాయణుడు "నీవు నా వ్రతమును చేయలేదు, నన్ను పూజించలేదు, అందువలననే నా సంకల్పబలముతో నీకిన్ని దుఃఖములు సంప్రాప్తమైనవి" అనెను. అప్పడు వైశ్యుడు "స్వామీ! నీ మాయామోహితుడనై నీ వ్రతమును చేయమరచితిని. నీ వ్రతమును తప్పక చేసెదనని" ప్రార్థించును. భగవంతుడు ప్రసన్ను డగును. ఫలితముగ ఆకులు, తీగెలు యథాపూర్వకముగ వెండి బంగారముగ మారెను. వైశ్యుడు, అతని అల్లుడు సంతోషముగ ప్రయాణించి, తమ నగర తీరమును చేరిరి. ఆ సమయమున అతని కూతురు సత్యనారాయణ వ్రతమును చేయుచుండెను. తన భర్త, తండ్రి క్షేమముగా తిరిగి వచ్చిన సమాచారమును విని ఉత్కంఠతో ప్రసాదమును స్వీకరింపక రేవుకడకు వచ్చెను. అందువలన ఆమె భర్త కనిపించలేదు. అంతేగాక ఓడ సముద్రమున మునిగెను. ఆమె మిక్కిలి దుఃఖముతో ఏడువదొడంగెను. ఆ వైశ్యుడు, నా అల్లుడు క్షేమముగా తిరిగి వచ్చిన శ్రీ సత్యనారాయణ వ్రతమును చేయుదునని సంకల్పించెను. ఆ సమయమున ఆకాశ వాణి "కళావతి ప్రసాదమును స్వీకరింపక ఇచ్చటికి వచ్చినది. ఆమె ప్రసాదమును స్వీకరించి వచ్చిన ఆమె భర్త తిరిగి రాగలడు" అని పలికెను. ఆమె ప్రసాదమును స్వీకరించిన పిమ్మట ఆ వైశ్యుని అల్లుడు మరల కనిపించును. సముద్రమున మునిగిన ఓడ కూడ పైకి తేలును.

ఇదే విధముగ తుంగ ధ్వజ మహారాజు కథ కూడ కలదు. అతడు కూడ శ్రీ సత్యనారాయణ వ్రతమును, వ్రతకథను నిరాదరించి దుఃఖముల పాలగును. పిమ్మట వ్రతమునాచరించి కథాశ్రవణము చేయుటవలన శుభములు పడయును.

కళావతీ వృత్తాంతమును వివేకయుక్తులై పరిశీలించిన వెండి, బంగారము మొదలగు సంపదలు ఆకులు, తీగెలుగా మారుట, సత్యనారాయణస్వామి ప్రసన్నుడగుటవలన, మరల యథా పూర్వకముగ వెండి బంగారం మొదలగు సంపదలుగా మారుట, అక్షరార్థముగ స్వీకరించిన అసంభవముగ కనిపించును. ఇదే విధముగ సత్యనారాయణ స్వామికి కోపము వచ్చుటవలన కళావతి భర్త కనిపించకపోవుట మరియు ఓడ సముద్రమున మునుంగుట, పిమ్మట సత్యనారాయణస్వామి ప్రసన్నుడగుటవలన ఓడ సముద్రమున తేలుట, పిమ్మట కళావతి భర్త కనిపించుట కూడ వాచ్యార్థమున అసంభవముగ కనిపించును. భక్తిలో మునిగిన వ్యక్తి ప్రతి అంశమును సత్యమని విశ్వసించిన విశ్వసించునుగాక! జ్ఞానయుక్తులై వివేకముతో విమర్శించి చూచిన యెడల ఈ వృత్తాంతమంతయు భక్తిలో తన్మ యుడైన మానవుని మానసిక విచారధారగ కనిపించును. వాస్తవ మునకు సత్య స్వరూప పరమాత్ముని మరియు నారాయణుని మహోత్మ్యము చాల యున్నది. వ్రతము అనగా ఉత్తమ ఫలముల నొసంగునది. కానీ లోకులు వాస్తవిక కథాభావమును మార్చి కథావర్ణనలో పడి మొత్తమునకు విషయమును మార్చివేసినారు.

ఇంతేగాక, ఈ కథలో "స్వామీ! మీ మాయచే మోహితుడనై వ్రతమును చేయుట మరచినాను" అను అంశము "భగవంతునకు కోపము వచ్చుట సంకల్ప బలంతో దుఃఖములు ప్రాప్తించినవను' అంశము భగవంతుని స్వరూప స్వభావములకు విరుద్ధములైనవి, భగవంతుడు ఆనంద స్వరూపుడు మరియు సర్వులకు హితమును చేకూర్చువాడు. అతడెన్నటికిని ఇతరులకు శాపమునుగాని దుఃఖ ములనుగాని యివ్వడు. అతడు శాంతి సుఖదాత మరియు కళ్యాణ కారి. మానవులు చేయు పాపకృత్యములచే దుఃఖములు సంప్రాప్తమగు చుండును. భగవంతుడు మాయాతీతుడు. మాయ పరమాత్ముని లేశమాత్రమైనను స్పృశింపజాలదు. భగవంతుని మాయచే మనము మోహితులగుచున్నామనుట అనర్థకరమైన అంశము. భగవంతుడు

సాధురూపమున వచ్చి వైశ్యుని శపించి నాడనుట, భగవంతుని దివ్య అవతరణకు విరుద్ధము. భగవంతుని జన్మకర్మలు దివ్యములు. [3] భగవంతుడు సాధురూపమున శాపము నిచ్చినాడనుట, ఆ వైశ్యునితో "నన్ను పూజింపకుండుటవలన నా సంకల్పబలము చేతనే నీకు దుఃఖములు ప్రాప్తమైనవనుట" దివ్యతకు అర్థముకాదు కదా!

## వాస్తవికవ్రతము మరియు దాని వాస్తవిక భావము

పైరీతిగా పరిశీలించి చూచిన, భగవంతుడు వృద్ధ బ్రాహ్మణ రూపమున వచ్చి చేయమని ఆదేశించిన మహత్తర వ్రతము ఇది కాదని తెలియుచున్నది. మొట్టమొదట మన మీ యంశమును పరిశీలింపవలసియున్నది. ఈ కథ నైమిషారణ్య తీర్థమున వినిపించ బడినది. నైమిషారణ్య తీర్థము ఉత్తరప్రదేశ్‌లోని సీథాపూర్ జిల్లాలో కలదు. కాని దీనిని ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలించిన, మన మనస్సే నైమిషారణ్యము. ఎందుకనగా 'నిమేష' అనగా రెప్పపాటు కాలము. నిమేషకాలమున ఎచ్చట ఆత్మానుభవము కలుగునో అదే నైమిష తీర్థము. అరణ్యమనగా వనము. ఎప్పుడు మన మనస్సును నిర్జరాణ్య ముగ మార్చివేయుదుమో అనగా ఏ దేహధారులను తలంచక, ఒక్క పరమాత్మ స్మృతిలో నిలిచిన భృకుటి రూప కుటీరమున స్థితమైన ఆత్మకు స్వస్వరూపానుభవమగును.

ఇక తీర్థశబ్దముపైకూడ గమనముంచెదము. తీర్థమనగా తరింపజేయుదునని యర్థము.[4] తీర్థమన ఏ వనమునందో, ఏ జలాశయమునందో కలదని మాత్రమే భావించరాదు. దివ్యగుణ ధారణ చేయుటను, పవిత్రతను, నిజమైన తీర్థమని చెప్ప వచ్చును.

3. ఈ అంశమున రచయిత "పరమాత్మ దివ్య అవతరణ" పుస్తకమును పరిశీలించునది.

"ఏ స్కాందపురాణ-కాశీఖండమునుండి శ్రీ సత్యనారాయణ వ్రతకథ గ్రహింపబడినదని భావించుచున్నామో, అందు సత్యము, క్షమ, దయ, ఇంద్రియ నిగ్రహము, మధురమైన పలుకులు పలుకుట, సంతోషము మొదలగు దైవీగుణములన్నియు తీర్థము" అని లభింపబడినది.[5] కావున మన స్వరూపమనెడి వనమున, ఈ దివ్యగుణములను ధారణచేయుచూ, ఏకాగ్రమగుటను, నైమిషారణ్య తీర్థమున వ్రతకథను వినుటకు సంసిద్ధమగుటయనవచ్చును.

ఇప్పుడు వ్రతమనగా అర్థమేమని విచారింపవలసియున్నది. వాస్తవమునకు ఏవేని నియమములను లేక దివ్యగుణములను ధారణ చేయుచూ, వానిని స్వంతము చేసికొనుటకు దృఢ సంకల్పము చేయుటనే, వ్రతదీక్షను స్వీకరించుట అనవచ్చును.[6] ఈ దృక్కోణముతో పరిశీలించిన బ్రహ్మచర్యమునే (ఇంద్రియ నిగ్రహము) సర్వోత్తమ తీర్థము మరియు సర్వోత్తమ వ్రతమన వచ్చును.7 ఈ అంశములు శ్రీ సత్యనారాయణ కథగల స్కాంధ పురాణమునందే లిఖింపబడినవి. ఇట్టి వ్రతముపైగాని, ఇట్టి తీర్థంపైగాని, ప్రజలు గమనముంచని యెడల, అట్టివారు నరులను

4 "తరంతియేన తత్రవా తత్త తీర్థమ్!

5 "సత్యం తీర్థం క్షమాతీర్థం తీర్థమింద్రియనిగ్రహ!

సర్వభూతదయా తీర్థం తీర్థమార్జవయేవచ॥

దానం తీర్థం దమ స్తీంర్థ సంతోష స్తీర్థముచ్యతే॥

మరియునొక హిందీకవికూడ నిట్లు వ్రాసినాడు:-

మన్‌మథురా దిల్ ద్వారకా, కాయా కశీజాన్।

దస్‌ద్వారేకా దేహారాతాంమే జోత్‌పెహ్‌చాన్॥

(మన మనసే మధురానగరము, హృదయమే ద్వారక, శరీరమే కాశీక్షేత్రమని తెలిసుకొనుము. దశద్వారములు గల ఈ దేహమునందలి జ్యోతిని గుర్తింపుము).

నారాయణులుగా మార్చు సత్యకథను వినుటకు పాత్రులు కాజాలరు. ఈ కథలో వివరింపబడిన సత్ఫలితములను కూడ పొందజాలరు.

సత్యస్వరూపుడగు శివపరమాత్మయే ఒక వృద్ధ బ్రాహ్మణ శరీరమున దివ్యప్రవేశం గావించి, నరులను శ్రీ నారాయణులుగా మార్చుటకు ఉపదేశించిన "వ్రతము", "సత్యకథ" ఎంతటి మహిమోపేతమో కదా!

పైన పేర్కొనిన విధముగ బ్రహ్మచర్యమే, వాస్తవమగు వ్రతం, లేక పూర్ణ పవిత్రతా వ్రతము. భగవంతుడు కొన్ని గంటల కాలము మాత్రం నిరాహారులుగనుండుమని ఆజ్ఞాపించునా?

కలియుగ అంత్యమునకును, సత్యయుగ ప్రారంభమునకును, నడుమనున్న ఈ సంగమ యుగమందే నిర్వికార జీవనమును గడుపవలెనని పరమాత్ముని దివ్య ఆదేశం. నేటి మానవులు కామ

6 "వ్రతమితి కర్మనామ నివృత్తి కర్మ. వారయతీతి సతః
"ఇదమపీతరద్ వ్రతమే తస్మాదేవ వృణోతిసతః"
అనగా పాపకార్యములనుండి నివారించునది. కావున వ్రతమని చెప్పబడుచున్నది. స్వీకరించు లేక గ్రహించుటకూడ వ్రతమనబడును. కావున చెడు అలవాట్లను వదలుటను మంచిని ధృఢంగ ధారణ చేయుటను కూడ వ్రతమందురు.

7 బ్రహ్మచర్యం పరమం తీర్థం తీర్థంచ ప్రియవాదితా।
జ్ఞానం తీర్థం ధృతి స్తీర్థం తప స్తీర్థం ముదాహృతమ్॥
తీర్థనామ పితత్తీర్థం విశుద్ధిర్మనసః పరా।
నజలాప్లుత దేహస్య స్నానమిత్యభిధీయతే।
సస్నాతో యోదమస్నాతః శుచిః శుద్ధమనోమలః॥
(స్కందపురాణము-కాశీఖండము-6/26-33)

ఇచ్చటకూడ ఇంద్రియ నిగ్రహమనెడి స్నానంనెవరు చేసెదరో, వారే పవిత్రులని చెప్పబడినది. ఈ అంశమును గమనించునది.

క్రోధాది వికారములనే ఆహారంగా భావించుచున్నారు. (వికారములకు వశమై వానిని వదిలిపెట్టుడని, ఇదియే సర్వోత్తమ వ్రతమని భగవంతుడు తెలుపుచున్నాడు. వాస్తవమునకు మనోవాక్కర్మలలో ఏ చెడు కార్యమును చేయకుండుటయే సర్వోత్తమ వ్రతమనదగును. ఈ వ్రతమును చేయుటచే దివాలా తీసిన నరులు కూడ కిరీట ధారులు కాగలరు. నిర్ధనులు ధనవంతులగుదురు. రోగులు సదా నిరోగులగుదురు. మరియు సుఖ సంపదలను పొందగలరు. అంత్యమున ముక్తిని, వైకుంఠమున దేవపదవిని పొందగలరు.

## ఈ కథలో బ్రాహ్మణ, బోయ, వైశ్యాదుల వృత్తాంతమెందులకు?

ఈ వ్రతమును బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులును, స్త్రీ పురుషులెల్లరును చేయవచ్చును. ఈ వ్రతమునుజేసి ఇహలోకమున సుఖించుటయేగాక, భవిష్యమున వైకుంఠమున కూడ సుఖప్రాప్తి యగును. ఈ అంశంలను స్పష్టంజేయుటకు కథారచయిత కళా వతి, లీలావతి అను స్త్రీ పాత్రలను, వ్యాపారులగు వైశ్యుల పాత్రలను, ఉల్కాముఖుడను రాజు పాత్రను, నిరుపేదయగు బ్రాహ్మణుని పాత్రను, కట్టెల నమ్ముకొనుచుండిన బోయవాని పాత్రను ప్రవేశపెట్టినాడు. కథలో అసంభవ అంశములను చేర్చినాడు. సత్యస్వరూపుడైన శివపరమాత్మని పరిచయంనివ్వలేదు. పరమాత్మ వృద్ధ బ్రాహ్మణ శరీరమున ప్రవేశించి, అతనికి "బ్రహ్మ"యని పేరిడిన అంశమును వివరింపలేదు. ఇట్లు అస్పష్టముగ, అసంభవముగ, అనిశ్చితముగ ఈ కథ కనిపించుచున్నది.

## ఏ సాగరమున ఏ నావ మునుగును? ఏ నావ తేలును?

పిమ్మట భగవంతుడిట్లు వివరించుచున్నాడు.

"ఏ నరనారీమణులు నిర్వికార జీవనమును గడుపుదురో,

వారే ధన ధాన్య సౌభాగ్యములను పొందెదరు. సంసారమనెడి సాగరమున వారి జీవితమనెడి నావ తేలును. ఎవరయితే ఈ వ్రతమును ఆచరింపరో, వారి జీవితనౌక శోకసాగరములో మునుగును. కాని రచయిత స్థూల నౌక సముద్రములో మునిగినట్లు తేలినట్లు వ్రాసినాడు.

## "ధనము మరియు రత్నములు-లతాపత్రములుగ మారిన దాని భావార్థము

భగవంతుడిట్లు తెలుపుతున్నాడు.

"మీ తను మనః ధనములను నాకర్పణగావించి, మీరు నిమిత్తమాత్రము (Trustee)గా యుండుచూ, కార్యములను చేయుడు. మీ సమస్యలన్నియూ దూరమగును. మరియు సమస్త శుభములు చేకూరును. బ్రాహ్మణ శ్రేష్ఠుడగు బ్రహ్మ శరీరమున ప్రవేశించిన పరమాత్ముని వాక్యములను అపార్థము చేసికొందురు, భగవంతుడు తమ సంపదలను కోరుచున్నాడని భావించి, తమ ధన ధాన్యసంపదలను దాచిపెట్టుటకు ప్రయత్నింతురు. భగవంతుడు ధన ధాన్య సంపదల నొసంగువాడు కాని తీసికొనువాడు కాడని వారు గ్రహింపరు. అతడు మన సంపదలను తీసికొని ఏమి చేయగలడు? ఎవరు భగవంతునకు సమర్పణము గాకుండ అతనిని యాచకునిగా భావింతురో వారికి కళ్యాణముండదు. వారి వ్యామోహ మమతలు తొలగవు. అట్టివారి అసత్యవచనములను భగవంతుని శాపముతో వారి వెండి, బంగారము మొ॥ సంపదలు ఆకులు, తీగలుగ మారినట్లు వ్రాసినారు. ఈ వ్రతదీక్షను పూనుటచే భగవంతుని వరదానమువలన ఆకులలములు యథాపూర్వకముగ వెండి, బంగారము మొ॥ సంపదలుగ మారినట్లు వ్రాసినారు. వాస్తవమునకు భావమును రచయిత అవిశ్వసనీయ శబ్దములతో ప్రకటించుట వలన మొత్తము కథ విరుద్ధముగ కనిపించుచున్నది.

పై అంశములను సింహావలోకనము చేసిన సత్యస్వరూప శివభగవానుడు నరుని నారాయణునిగ పరివర్తన చేయుటకు, మరియు ముక్తి, జీవన్ముక్తులకు యోగ్యులుగ చేయుటకు, పవిత్రత లేక బ్రహ్మచర్య రూపక వ్రతమును పొందుట మనలక్ష్యము కావలెను. భగవదర్పణ జీవితమును గడపవలెనని భగవంతుని ఉపదేశము. ఎవరు పవిత్రతా రూపక వ్రతమును పాలన చేయుదురో వారే సంసార సాగరమున తరించగలరు. వారే ధనధాన్య సంపదలకు అధికారులగుదురు. ఎవరైతే ఈ వ్రత పాలన చేయరో వారి జీవన రూపకనావ దుఃఖసాగరమున మునుగును. ఇప్పుడు తొలుత సత్య స్వరూప పరిచయమునొసంగి, పిమ్మట శ్రీ సత్యనారాయణుని సత్యకథను వివరింతుము.

## 'సత్యము' అనగా పరమపిత పరమాత్ముని పరిచయము

పరమపిత పరమాత్ముడు నిరాకారుడు. జ్యోతిర్బిందు స్వరూపుడు. జ్ఞానసాగరుడు. శాంతి సాగరుడు, ఆనంద సాగరుడు. ప్రేమ సాగరుడు, పతిత పావనుడు, ముక్తి జీవన్ముక్తి దాత. ఈతడు కళ్యాణకారియగుట వలన ఈతని దివ్య కర్తవ్య వాచకనామము శివుడు. భారతీయులు నేటికిని శివలింగమును పూజించు చున్నారు. కాని పూజించుచున్న భక్తులను శివుని సంపూర్ణ సత్య పరిచయము లేదు. చిరకాలమునుండి ప్రపంచమంతట, సద్గతి దాత సర్వశక్తిమంతుడును అగు పరమపిత శివపరమాత్ముని లింగ రూపమున భిన్న భిన్న ధర్మములవారు భిన్న భిన్న నామములతో ఆరాధించుచున్నారు. కాని వారికి పరమాత్ముని స్పష్ట పరిచయ జ్ఞానము లేదు. మన భారతదేశమునందు రామేశ్వరము, గోపేశ్వరము అను మందిరములున్నవి. ఈ పేర్లవలన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కూడా పరమాత్మయగు శివుని పూజించిరని తెలియు చున్నది.

విక్రమాదిత్యుడు ఉజ్జయినిలో సోమనాథ మందిరమును నిర్మించి నాడు. ఇబ్రహీం ద్వారా స్థాపన జరిగిన మక్కాలోని 'సంగ్-ఎ-అస్వద్' శివలింగ రూపమునకు ఇస్లాం ధర్మమువారు కూడా మాన్యతనొసంగుచున్నారు. ధర్మసంస్థాపకులగు క్రీస్తు, నానక్ మొ॥ వారు జ్యోతి స్వరూపమునకే మాన్యత నొసంగుచున్నారు.

భగవంతుని భిన్న భిన్న నామములు, అతని కర్తవ్య వాచకములు, ఉదాహరణకు పరమాత్ముడు సర్వలోకములకు, సర్వఆత్మలకు కళ్యాణకారి గావున అతనిని శివుడనుచున్నాము. అతడు ఆత్మలకు 84 జన్మములకథను, సృష్టి ఆదిమధ్య అంత్య రహస్యములను అనగా ఆత్మల అమర కథను వినిపించుచున్నాడు. కావున 'అమర నాధుడ'ని కీర్తించుచున్నాము. జ్ఞానరూప సోమరసమును త్రాగించుచున్నారు. కావున 'సోమనాధుడ'ని గానము చేయుచున్నాము. సర్వమానవ సృష్టి రచయిత కావున "విశ్వేశ్వరనాధు"డనియు, కాలమునకు కూడ కాలుడగుటవలన "మహాకాళేశ్వరు"డనియు సర్వ ఆత్మలకు తండ్రియగుట వలన 'పరమపిత పరమాత్మ' (The God Father) అనియు కీర్తించు చున్నాము. సర్వోన్నతుడగుటవలన 'అల్లా'యనుచున్నారు. పరమాత్ముడగు శివుడు, అమరకథను వినిపించుటకు, పతిత భ్రష్టాచార ప్రపంచమును శ్రేష్ఠముగ పావనముగ పరివర్తన చేయుటకు, అనుభవశాలియగునొక వృద్ధ మానవ శరీరమును ఆధారముగ చేసికొనినాడు. మరియు అతని ముఖము ద్వారా సర్వశాస్త్రముల సారమును వినిపించినాడు. దానినే మనము సత్య 'భగవద్గీత'యనుచున్నాము. ఆ మానవుడే ప్రజాపిత బ్రహ్మయని పిలువబడినాడు. పరమపిత పరమాత్మునియొక్కయూ, ప్రజాపిత బ్రహ్మయొక్కయూ, జన్మ ఈ భారతదేశమునందే జరుగును. అందుచేతనే ఈ దేశమునందు శివుని అధికముగా ఆరాధించు చున్నారు. ప్రపంచము మొత్తములో భారతదేశమునకు అధికముగ గౌరవము లభించుచున్నది. శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మ ద్వారా

వినిపించిన "అమర కథ"లేక "శ్రీ సత్యనారాయణ కథ" మరల వ్రాయబడుచున్నది.

## శ్రీ సత్యనారాయణుని సత్యకథ

పరమపిత శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మద్వార వినిపించిన **సత్యనారాయణుని కథా సంగ్రహము:**

ఈ సృష్టిలో నేటికి ఐదువేల సం॥ పూర్వము షోడశకళా సంపూర్ణులు, సంపూర్ణ నిర్వికారులును, మర్యాదాపురుషోత్తములును అగు, సూర్య వంశమునకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణులు, అఖండ చక్రవర్తులై రాజ్యపాలన చేయుచుండిరి. ఆ సమయమున సంపూర్ణ సుఖశాంతులు నెలకొనియుండెను.

పాలు మరియు నేయి నదులు పారుచుండెను. ప్రజలు కూడ రత్నఖచిత స్వర్ణమందిరములలో నివసించుచుండిరి. ప్రకృతి మానవులకు దాస్యము చేయుచుండెను. ప్రజలు నిరోగులై కాంచన కాయులై ప్రకాశించుచుండిరి. ఎల్లెడల నిత్య కళ్యాణము పచ్చ తోరణములుగా నుండెను. ఆనాటి ప్రజలు అశాంతి దుఃఖముల నెరుగరు. అకాల మృత్యువులు లేవు. తమ ఇష్టమునననుసరించ వలసినప్పడు దేహములను వదులుచుండిరి.

ఆ కాలమున, కామ క్రోధ లోభ మోహ అహంకారములు, అలసట అను వికారములుండలేదు. సర్వులు జన్మతః మహాత్ములుగా నుండిరి. ఈ దేశమే దేవాలయమైయుండెను. అందరూ సంపూర్ణ నిర్వికారులు మరియు పవిత్రులైయుండిరి. పరంధామమునుండి లేక ముక్తిధామము నుండి వారి వారి స్థితులననుసరించి సమయ ప్రకారముగ, సుఖశాంతులననుభవించుటకు శ్రీ లక్ష్మీనారాయణుల రాజ్యమునకు ఆత్మలు సాకారమై వచ్చుచుండెను.

ఈ సృష్టిలో అట్టి పవిత్ర ఆత్మల సుఖశాంతి సంపన్న అవస్థనే "సతోప్రధాన అవస్థ" లేక 'జీవన్ముక్తి'యనవచ్చును. జన్మము

ఇప్పటివలె ఏడ్పులతోగాక యోగబలముతో కలుగుచుండెను. ఆ సమయమున సృష్టిలో సత్యధర్మములు నెలకొనియుండెను. దానినే 'దేవీ దేవతా ధర్మమను' చుండిరి. ఒక్క దేవభాష మాత్రము ప్రచారములోనుండెను. ప్రతి వస్తువు సతో ప్రధానముగనుండెను. రాజు మరియు ప్రజలు పరస్పర ప్రేమతో సుఖశాంతులతో పరిపూర్ణ జీవనమును గడుపుచుండిరి. అందరికి సర్వప్రాప్తులు కలిగి యుండుట వలన వారికి కోరికలు లేదా ఆశ అనునది లేకుండెను. దివ్యాంతరిక్ష భయోత్పాతములు లేకుండెను. అప్పుడు దైత్యులు లేక రాక్షసులు లేరు.

అందరూ దేవతా వర్ణమునకే చెందియుండిరి. ఆ సమయమున పూజలు, శాస్త్రాది గ్రంథములు లేవు. యుద్ధముల ప్రసక్తియే లేకుండెను. సైన్యముగాని, అస్త్రశస్త్రములుగాని లేకుండెను. పర్యావరణ కాలుష్యముండలేదు. పదార్థములలో కల్తీ లేకుండెను. ప్రజలు ఆరోగ్య నియమాలను అవశ్యము పాటించుచుండిరి. కావున దీర్ఘాయుష్మంతులైయుండిరి. వారి సగటు ఆయుర్దాయము 150 సం॥లు. తగాదాలే లేకుండుట వలన న్యాయస్థానముల ఆవశ్యకత లేకుండెను, మరియు రిజిస్ట్రేషన్ కార్యాలయము కూడ లేకుండెను.

అప్పుడు నిర్ధనులుగాని, దివాలాకోరులుగాని, భ్రష్టాచారులు గాని లేకుండిరి. సమ్మెలు మొదలగు ఆందోళనలుండలేదు. అందరూ శ్రేష్ఠాచారులైయుండిరి. మహారాజు మరియు మహారాణి ప్రజలను కన్నబిడ్డలుగ పాలించుచుండిరి. శాసనదండ భయముతో గాక పరస్పరము స్వాభావిక స్నేహ భావముతో మెలగుచుండిరి. పులి మరియు ఆవు ఒకే ఘట్టమున నీరు త్రాగెడివి. దేవీ దేవతలు సంపూర్ణ పవిత్రులుగనుండిన కారణమున వారిని కమల హస్తులు, కమల నేత్రులు, కమలములు అనెడి విశేషములతో పరిచయము చేయుచుండిరి. జీవనమున ఎన్నటికిని రోగదుఃఖ సంకటములు లేని కారణముగను, అఖండ పవిత్రత చేతను, వారి ముఖమండల ముపై సాత్విక తేజము విరాజిల్లుచుండెను. వారి వ్యక్తిత్వములో

వినిపించిన "అమర కథ"లేక "శ్రీ సత్యనారాయణ కథ" మరల వ్రాయబడుచున్నది.

## శ్రీ సత్యనారాయణుని సత్యకథ

పరమపిత శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మద్వార వినిపించిన **సత్యనారాయణుని కథా సంగ్రహము:**

ఈ సృష్టిలో నేటికి ఐదువేల సం॥ పూర్వము షోడశకళా సంపూర్ణులు, సంపూర్ణ నిర్వికారులును, మర్యాదాపురుషోత్తములును అగు, సూర్య వంశమునకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణులు, అఖండ చక్రవర్తులై రాజ్యపాలన చేయుచుండిరి. ఆ సమయమున సంపూర్ణ సుఖశాంతులు నెలకొనియుండెను.

పాలు మరియు నేయి నదులు పారుచుండెను. ప్రజలు కూడ రత్నఖచిత స్వర్ణమందిరములలో నివసించుచుండిరి. ప్రకృతి మానవులకు దాస్యము చేయుచుండెను. ప్రజలు నిరోగులై కాంచన కాయులై ప్రకాశించుచుండిరి. ఎల్లెడల నిత్య కళ్యాణము పచ్చ తోరణములుగా నుండెను. ఆనాటి ప్రజలు అశాంతి దుఃఖముల నెరుగరు. అకాల మృత్యువులు లేవు. తమ ఇష్టముననుసరించ వలసినప్పుడు దేహములను వదులుచుండిరి.

ఆ కాలమున, కామ క్రోధ లోభ మోహ అహంకారములు, అలసట అను వికారములుండలేదు. సర్వులు జన్మతః మహాత్ములుగా నుండిరి. ఈ దేశమే దేవాలయమైయుండెను. అందరూ సంపూర్ణ నిర్వికారులు మరియు పవిత్రులైయుండిరి. పరంధామమునుండి లేక ముక్తిధామము నుండి వారి వారి స్థితులననుసరించి సమయ ప్రకారముగ, సుఖశాంతులననుభవించుటకు శ్రీ లక్ష్మీనారాయణుల రాజ్యమునకు ఆత్మలు సాకారమై వచ్చుచుండెను.

ఈ సృష్టిలో అట్టి పవిత్ర ఆత్మల సుఖశాంతి సంపన్న అవస్థనే "సతోప్రధాన అవస్థ" లేక 'జీవన్ముక్తి'యనవచ్చును. జన్మము

విశేష ఆకర్షణయుండెను. శీతలత, దివ్యత వారిలో ఉట్టిపడు చుండెను. వారంతటి మధుర శీతల స్వభావులగుటచేతనే నేటికిని ప్రజలు వారి విగ్రహముల ఎదుట మోకరిల్లి, శాంతిని అనుభవము చేయుచున్నారు. ధన ధాన్యములను కోరుకొను చున్నారు.

సత్యయుగపు దేవీదేవతలు సంపూర్ణ పవిత్రులు షోడశ కళాపూర్ణులగుటవలన, సూర్యవంశమువారని పిలువబడు చున్నారు. ఆ కాలమున వర్ణ వర్గ భాషా భేదములు లేకుండెను. సహజముగ అందరూ స్వధర్మమున (ఆత్మిక ధర్మమున) స్థితులై యుండిరి. ఇన్ని విశేషతల కారణముగ నేటికిని సత్యయుగము కీర్తంపబడుచున్నది. శ్రీ లక్ష్మీనారాయణుల రాజ్యపాలనము ఎనిమిది తరముల వరకు పూర్తిగ నడచినది. ఆ యుగము ఆయువు 1250 సం॥లు. ఆ యుగమునే సత్యయుగమనుచున్నాము. ఆ సృష్టి పుష్ప ఫలభరిత సుందరోద్యానవనము. అదియే స్వర్గము. అదియే వైకుంఠము.

ఏ ప్రకారము కాలము గడుచుకొలది క్రొత్తఇల్లు పాత బడునో, అదే విధముగ అట్టి నూతన సుఖమయ ప్రపంచము క్రమక్రమముగ ప్రాతబడుచూ వచ్చినది. పవిత్రతా సుఖశాంతులనెడి షోడశకళలలో రెండు కళలు తగ్గినవి. అప్పటినుండి త్రేతాయుగము ప్రారంభమైనది. శ్రీ సీతారాముల రాజ్యపాలన మొదలైనది. "యథా రాజ తథా ప్రజ"" యను సూక్తిననుసరించి, ఆ సమయమునందు కూడ సృష్టిలో సంపూర్ణ సుఖశాంతుల స్వరాజ్యముండెను. మనము నేటికి కూడ ఆ రామరాజ్య సుఖములను పొందవలెనని కలలుగను చున్నాము. మహాత్మాగాంధీగారు కూడ ఈ కలను కనినారు. రామ రాజ్యమునందు కూడ ప్రజలు జీవన నిర్వహణార్థము విశేష పరిశ్రమ చేయవలసిన అవశ్యకత లేకుండెను. భూమి మిక్కిలి సారవంతముగ నుండెను. రాజ్యముకొరకు ఒకరిపైనొకరు ఆక్రమణలు చేయు చుండలేదు. వ్యక్తులలో ద్వేషములు లేవు. ఆ యుగమున కూడ అకాలమరణములు లేకుండెను. తల్లిదండ్రులు వారి జీవిత కాలమున పుత్రశోకమునెరుంగరు. పవిత్రతా సుఖశాంతుల దృష్టి మానవులెల్లరూ

చతుర్దశ కళాపూర్ణులుగనుండిరి. అనగా పౌర్ణమికి ముందు దినమున చంద్రుడు పదునాల్గు కళలతో ప్రకాశించు విధముగ త్రేతాయుగపు ఆత్మలన్నియు పదునాల్గు కళలతో ప్రకాశించు చుండెనని యర్థము.

ఈ యుగమునందు కూడ మానవులందరు నిరోగులుగ ఉండిరి. ధర్మబద్ధముగ జీవించిరి. ధర్మము వారి కర్మలపై అంకుశముగ పనిచేయుచుండెను. అందువలన రామరాజ్యమున రావణుడను రాక్షసుడు లేడని స్పష్టమగుచున్నది. అత్యంత సమర్థుడగు శ్రీ రాముని ధర్మపత్నియగు సీతను దొంగిలించెనను మాటను అటుంచి కనీసము ఎట్టివాడైనను కుదృష్టితో చూడగల్గునా? వాస్తవమునకు రామ రావణుల ఆధ్యాత్మిక కథ ఇతర యుగమునకు సంబంధించినది. త్రేతాయుగ రాజగు శ్రీరామచంద్రుడు జీవన్ముక్తుడు మరియు పరమపావనుడు. అతని జీవన కాలమున దైహిక, దైవిక బాధలేగాక ఎట్టి దుఃఖములును లేవు.

"దైహిక్ దైవిక్‌భౌతిక్ తాపా
రామ్‌రాజ్య నాకాహో వ్యాపా"

త్రేతాయుగమున శ్రవణకుమారుని తల్లిదండ్రులవంటి గ్రుడ్డివారు లేరు. ఆ యుగమువారు శాపములనిచ్చెడి వారునుకారు. మందరవంటి స్త్రీలు లేరు, కైకేయి వంటి సవతితల్లులు గాని లేరు. ముసలితనముతో బాధపడువారుగాని, వియోగదుఃఖముతో మరణించువారుగాని లేరు. ఏకపత్నీవ్రతులై, గృహస్థ ధర్మములను పాటించెడివారు. అందరూ మోహముపై విజయమును సాధించియుండిరి. బహు వివాహములను చేసికొనెడివారు కాదు. రామరాజ్యమునందుకాని అంతకు పూర్వముగాని "యథారాజా తథాప్రజా"యనునట్లు అందరూ శ్రేష్ఠాచారులుగ, ధర్మాత్ములుగ నుండిరి. ఆ సమయమున ఏ చాకలివాడు కాని, ఎవ్వరుకాని పరస్పరము నిందించుకొనువారు కాదు. అందరూ రామరాజ్యమును ఇష్టపడుచుండిరి.

రామ్‌రాజా రామ్ ప్రజా, రామ్ సాహుకార్ హై!
బసేనగరీ జీయేదాత ధర్మకా ఉద్ధార్ హై!

శ్రీరాముని పట్టమహిషిని, పరమపవిత్రురాలను, ఎవరు అపహరింపగలరు? ఎప్పుడైనను బంగారపు జింకయుండెనని వినినామా? పదితలలు గల వ్యక్తియుండునా? భూమిలో నిక్షిప్తమైన పేటికనుండి ఎవరైనను జన్మించుట సాధ్యమా?

వాస్తవమునకు శ్రీరాముని కథ రామేశ్వరునికి (శివునకు) సంబంధించినదే. పరమపిత పరమాత్ముడు రమణీయుడు (సర్వుల మనములకు ప్రీతిపాత్రుడు) కావున రాముడని పిలువబడు చున్నాడు. రావణ శబ్ధము రామ శబ్ధమునకు వ్యతిరేకార్థము గలది. రావణుడనగా ఏడ్పించువాడని అర్థము. పంచవికారములు మానవుని ఏడ్పించుచున్నవి. దుఃఖ అశాంతులకు కారణభూతులైనవి. పంచవికారముల సామూహిక నామమే రావణుడు. రావణుని పదితలలు స్త్రీపురుషుల ఐదైదు వికారములకు చిహ్నము. కావున శ్రీరామకథ ఆ సమయమునకు సంబంధించిన ఆధ్యాత్మిక కథయనవచ్చును.

వాస్తవమునకు ఈ ప్రపంచము ఒక పెద్ద ద్వీపము. కావున దీనినే శ్రీలంకయనవచ్చును. మనము దేనిని లంకయను చున్నామో దాని చరిత్రమును పరిశీలించిన పదితలల రావణుని ప్రసక్తియే లేదు. ఆధ్యాత్మిక దృష్టితో చూచిన ఆత్మనే సీతయన వచ్చును. ఆమె అయోనిజ. ఆత్మల యొక్క భర్త పరమాత్ముడగు రాముడు. ఎప్పుడు ఆత్మలు లక్ష్మమునందు (లక్ష్-మన్) మనస్సునకు గీసిన మర్యాదారూపక రేఖను దాటునో అప్పుడే పంచ వికారరూపక రావణునిచే అపహరింపబడి బంధితమగును. అప్పుడు పరమాత్మ యగు రాముడే బంధవిముక్తిని కలిగించగలడు. ఈ మొత్తము వృత్తాంతము కలియుగాంతముననే జరుగును. త్రేతాయుగ రామరాజ్యమున కుంభకర్ణ మేఘనాథులు లేరు.

త్రేతాయుగమునందు శ్రీరాముని వంశమునకు చెందిన పండ్రెండు తరములవారు రాజ్యపాలన చేసిరి. ఈ యుగ ఆయువు కూడ 1250సం॥లు. ఈ సమయమునందుకూడ సత్వగుణ సంపన్నులైన ఆత్మలేయుండిరి. ఏకైక "సత్య ఆది సనాతన దేవీ దేవతా ధర్మము" లేదా 'ఆర్య ధర్మమే' యుండెను. సత్య త్రేతాయుగ ఆత్మలలో శ్రీ లక్ష్మీనారాయణులే అతి ప్రసిద్ధ దేవీదేవతలు మరియు శ్రీ సీతారాముల ఆత్మలు కూడ శ్రేష్ఠ మర్యాదాపురుషోత్తమ ఆత్మలుగ గౌరవింపబడిరి.

త్రేతాయుగ అంత్యమునకు సృష్టి ఇంకను ప్రాతబడెను. పవిత్రతా సుఖశాంతుల, కళలలో ఇంకను ఆరు కళలు తగ్గెను. దేవీ దేవతలు వామమార్గమున నడచిరి. అనగా పతితులయ్యిరి. ఈ రెండు యుగములు బ్రహ్మపగలుగ కీర్తింపబడినవి. ద్వాపర యుగ ఆరంభమునుండి ఆత్మ విరోధియగు రావణ(మాయ) రాజ్యము ప్రారంభమయ్యెను. దుఃఖము మరియు అశాంతి అడుగిడెను. సతో సామాన్యులుగ నుండిన మానవులు రజోప్రధానులు కాజొచ్చిరి. మానవులు క్రమక్రమముగా పంచవికారముల వలలో పడజొచ్చిరి. అదే సమయమున అన్యధర్మముల స్థాపన జరుగుతూ వచ్చినది. అప్పటికి దేవీ దేవతలలో వికారములు ప్రవేశించెను. అన్యధర్మములలో తొలుత ఇబ్రహీం ద్వారా ఇస్లాం ధర్మము స్థాపించ బడెను. ద్వాపరమునుండియే భక్తిమార్గము ప్రారంభమయ్యెను. వేదములు, ఉపనిషత్తులు, శాస్త్రములు, పురాణములు వ్రాయబడెను. శివలింగపూజ మొదలయ్యెను.

ఇదే సమయమున పలువురు ఋషులు, మునులు, ధార్మిక గ్రంథములను వ్రాసిరి. ఈ సమయమున భక్తి సత్వ ప్రధానముగనుండెను. కేవలము పరమపిత శివపరమాత్ముని మాత్రము పూజించుచుండిరి. కాని క్రమక్రమముగ అన్య ధర్మపితలు కూడ సృష్టి నాటకరంగమున ప్రవేశింప మొదలిడిరి. పిమ్మట శ్రీ మహావిష్ణువు, శ్రీ లక్ష్మీనారాయణులు, శంకర, శ్రీ కృష్ణ, శ్రీ రామ

మొ॥వారి సాకారమూర్తి పూజలు మొదలయ్యెను. యజ్ఞములు, జపతపములు, పూజలు, తీర్థయాత్రలు, వ్రతములు, దానములు మొదలుగాగల కర్మకాండ ప్రారంభమయ్యెను. ప్రజలకు ధర్మము మీద అత్యధిక భక్తిశ్రద్ధలుండెను. వారు యమ నియమ సాధనకై కఠోర నియమాలను పాటించుచుండిరి. ఋషులు అరణ్యములలో నివసించుచూ శాస్త్రములను వ్రాయుచూ, చదువుచూ, చదివించుచూ యుండిరి. రాజులు కూడ ధర్మాచార్యులను గౌరవించుచుండిరి. వారి పలుకులకు విలువయుండెను.

ఈ కాలమునందే వర్ణాశ్రమ ధర్మములు ప్రారంభమయ్యెను. క్రమక్రమముగ అనేక ధార్మిక సంప్రదాయములు బయలుదేరెను. ప్రజలలో మత భేదములు ఉగ్రరూపము దాల్చెను. దేశము అనేక రాజ్యములుగ చీలిపోయెను. క్రమముగ ఇంద్రియ నిగ్రహము సడలజొచ్చెను. రోగశోకములు, జరామరణములు, అశాంతి దుఃఖములు మానవాళిని ముట్టడించెను.

ఇబ్రహీం ఇస్లాం ధర్మమును స్థాపించిన పిమ్మట రమారమి 250సం॥లకు బుద్ధుడు బౌద్ధ ధర్మమును స్థాపించెను. పిమ్మట సుమారు 250 సం॥లకు ఏసుక్రీస్తు క్రైస్తవ మతమును స్థాపించెను. తదుపరి 500 సం॥లకు ఆది శంకరాచార్యులు అద్వైత మతస్థాపన జేసిరి. అప్పటినుండి కర్మ సన్యాసము ప్రారంభమయ్యెను. తరువాత 100 సం॥లకు మహమ్మద్ సాహెబ్‌గారు మహమ్మదీయ మత స్థాపన జేసిరి. పిమ్మట దేవీదేవతల పూజలతో బాటు ధర్మ స్థాపకుల పూజలు కూడ ప్రారంభమయ్యెను. ఈ ధర్మస్థాపకులను 'పైగంబర్' లని పిలుచుచున్నారు. ఈ ధర్మప్రచారకులు తమ బుద్ధికొలది పరమాత్మ పరిచయమునొసంగిరి కాని, గతిసద్గతి మార్గమును చూపలేకపోయిరి. ఒక్క పరమాత్ముడు మాత్రమే గతిసద్గతి మార్గమును చూపగలడు. ధర్మస్థాపకులు వచ్చిన పిమ్మట కూడా సృష్టి పతనమగుచునేయుండెను. ద్వాపరయుగాంతమున భక్తి

రజోగుణము నుండి తమోగుణమునకు వచ్చినది. అప్పటికి పవిత్రతా కళలు మరింత క్షీణించెను. ద్వాపరయుగ ఆయువుకూడ 1250 సం॥లు.

ద్వాపర యుగాంతమున మరియు కలియుగ ఆరంభమున దేవతల పూజలతో పాటుగ ప్రకృతి విభిన్న తత్వములకు కూడ పూజలు ప్రారంభమయ్యెను. భ్రష్టాచారములు, పాపాచారములు మరియు అజ్ఞానము అంధకారము వృద్ధి కాజొచ్చెను. అప్పటినుండి అనేక సమాజములు ఏర్పడజొచ్చెను. ఒక ధర్మమువారు మరియొక ధర్మమువారిని ఆక్రమించుచుండిరి. ధర్మము పేరుతో పాపములు చేయజొచ్చిరి. పరమపిత పరమాత్ముడు మట్టిలో, రాతిలో, చెట్టులో, కుక్కలో, పిల్లిలో అంతట వ్యాపించియున్నాడని నిందింప మొదలిడిరి. 'శివోహం' అనుచూ నేనే భగవంతుడననుచూ పరమాత్మునకు పూర్తిగా విముఖులైరి.

ఈ యుగమున కామక్రోధలోభ మోహ అహంకారములు, ఈర్ష్యాద్వేషములు, కొట్లాటలు, యుద్ధములు, ఆత్మస్తుతి, పరనింద, సోమరితనము మొ॥నవి వృద్ధిచెందుతూ వచ్చినవి. రాజులు ఒకరిపై ఒకరు దండెత్తుచూ ఆక్రమించుచుండిరి. వస్తువుల ధరలు పెరుగు చుండెను. ప్రజలలోని స్నేహస్థానమును మోహమాక్రమించెను. జాతిమతములనెడి సంకెళ్ళు బలపడుచుండెను. మర్యాదలు మాయమయ్యెను.నియమనిష్ఠలు బలహీనమయ్యెను. రాజులు భోగలాలసులై సప్తవ్యసనములకు బానిసలుగా మారినారు. వారి ఆచరణపై, వాసనలు మరియు వికారముల ప్రభావము పడినది. అందువలన క్రమక్రమముగ ప్రజలు రాజరికమునకు విముఖులుగా మారినారు. ప్రజలలో శ్రేష్ఠాచారములు రూపుమాసెను. శ్రేష్ఠాచారము లకు బదులుగా కర్మకాండ మరియు బ్రాహ్మణుల ద్వారా పూజలు అధికమయ్యెను. కుల మర్యాదల పేరిట ఆడంబరములు, వృధా ఖర్చులు పెరిగెను. తగాదాలు ఎక్కువయ్యెను. క్రమముగ ధర్మా చార్యులు కూడ ప్రజలను పీడించుచుండిరి. ఇట్లు ప్రజలనుండి

ధర్మసత్తా మరియు రాజసత్తానేర్పడుచుండెను. సమాజముపై నైతిక ప్రభావము సడలెను.

కలియుగము తమో ప్రధానమైనది. కావున సత్యధర్మమునకు స్థానము లేకపోయెను. సమయము గడిచిన కొలది ప్రజలు అధికముగ పతితులుగా మారుచుండెను. వారు సత్యహృదయముతో అనన్య భావముతో, భక్తిని చేయలేకపోయిరి. మానవ స్వభావము చంచలముగా మారినది. ఆశ్రమ ధర్మములు ఛిన్నాభిన్నము లయ్యెను. వికార యుక్తులైన గృహస్థులు మాత్రము మిగిలిరి. వారుకూడ ఉచిత రీతిలో బ్రహ్మచర్యాశ్రమమును కూడ నిర్వహించ లేకపోయిరి. వారి దృష్టి, వృత్తి, కృతి, దూషితములయ్యెను. విషయ వికారములనుండి దూరము చేయమనివారు పరమాత్ముని ప్రార్థించుచుండిరి. కాని విషయవికారములనుండి దూరమగుటకు స్వయముగ ప్రయత్నించక పోవు చుండిరి. వారు వికార జీవితము తమ స్వభావమని తలంచిరి. కామ క్రోధ, లోభములు నరకద్వారములని పలుకుచుండిరి. కాని ప్రతి దినము దానిలోనే మునుగుచుండిరి. 'సాధువ'ను సేరునకే కళంకమును తెచ్చు సాధున్రులు అధికమయ్యిరి. బ్రాహ్మణులు, పురోహితులు, పూజారులు లోభపరవశులై, పూజల పేరిట అధికముగ, ధనార్జనలో మునిగిరి. వారి శీలము మరియు అధ్యాత్మిక స్థితి ప్రజలకు ప్రేరణనివ్వజాలకపోయెను.

రాజులు కుటిలనీతి, బల ప్రయోగములతో యుద్ధ నియమ ములను మరచిరి. భోగలాలసులై కన్యలను, పరస్త్రీలను చెడుదృష్టితో చూచుచుండెను. సైన్యములను బలగర్వముతో, మత్తులై, మగువ మధ్యములనెడు ఊబిలో చిక్కుకొనిరి.

క్రమముగ కలియుగమున పాదములు గడుచుకొలది, మానవులలో ధార్మిక చింతన సన్నగిల్లెను. వాదవివాదములు, కలహక్లేశములు, నాస్తికత్వమును పెరిగెను. దేహాభిమానులుగ


మారుటవలన వారి జీవనమునందు అశాంతి దుఃఖములు పెరిగెను. కలియుగ అంతిమచరణము వచ్చునప్పటికి వారిలో అనాచారములు, అత్యాచారములు, పాపాచారములు, భ్రష్టాచారములు పెచ్చుపెరిగెను.

కలియుగ అంతిమ చరణమునందు కన్యలు మోహ పరవశులై స్వయముగ వరులను కోరుచుందురు. అగ్నివర్షమును కురిపించు బాంబులు తయారగును. అన్ని వర్ణములవారు వికారులై ఆసురీ లక్షణములు కల్గినవారై శూద్రవర్ణమున కలిసిపోదురు. పాలు సీసాలలోను, ధాన్యములు పొట్లములలోను అమ్ముట ఆరంభమగును. ఆవులు చెత్త కుండీలలో చెత్తను మేయుచుండును. జనసంఖ్య పెచ్చు పెరుగును. మానవులలో అధికముగ రోగములు వ్యాప్తి చెందును. ఆయుర్ధాయము క్షీణమగును. ఇపుడు కలియుగ అంతిమ చరణమే జరుగుచున్నది.

ఈ విధముగ ఈ కథ 5000 సం॥లకు ఒక్కమారు పునరావృత్తియగుచుండును. ఇప్పుడు కర్మసన్యాస ధర్మమునందలి సన్యాసులు అల్పజ్ఞులయ్యెను. "శ్రీశ్రీశ్రీ 108 జగద్గురువులను బిరుదులను తమ పేర్ల ముందు చేర్చికొని ఉపయోగించుకొను చుందురు. ఈ సమయమున రావణుడు అనగా మాయ (పంచ వికారములు) రాజ్యమునేలును. సోదరుడు ఈర్ష్యతో తన సొంత సోదరునే హతమార్చును. తల్లులు మరియు అక్కచెల్లెండ్ర మాన మర్యాదలు మంటగలుపుదురు. అబలలపై అత్యాచారములు జరుగును. భ్రష్టాచారములు మితిమీరును. అకాల మృత్యువులు సంభవించును. తుఫానులు, భూకంపములు, అతివృష్టి, అనావృష్టి లేర్పడును.

కరువు కాటకములు కలుగును. ఆకలిచావులు సంభవించును. అనేక విధములైన రోగములు వచ్చుచుండును. అశాంతి, అధర్మములు, రాజ్యమేలుచుండును. ఆ సమయమున మనుష్యాత్మలు మిక్కిలి

దుఃఖ పీడితులై, పరమపిత పరమాత్ముని ఇష్టదేవతారూపమున "పతితపావన" రక్షింపుమని ఆవేదనతో ప్రార్థించుచున్నారు. పతితపావనుడగు పరమపిత పరమాత్మ తన బిడ్డల ఆక్రందన విని అసురీ సంపన్నమైన ఈ కలియుగమున గీతలో తెలిపిన విధముగ, దివ్యరీతిలో భారతభూమిపై అవతరించినారు.



స్వస్తిక్ అర్థం

(పై చిత్రమును, మానవసృష్టి ఇతిహాస చక్రమునందు సత్యయుగ ఆరంభమునుండి కలియుగ అంత్యము వరకు మరియు సంగమ యుగమునందు పరమాత్ముని దివ్య అవతరణ వృత్తాంతము చిత్రించబడినది.)

పరమపిత శివపరమాత్ముడు జననమరణ రహితుడు, మరియును అభోక్త. అతడే సర్వ ఆత్మలకు తల్లి తండ్రియునై ఉన్నాడు. కావున అతడు దేవతలు మరియు సాధారణ మానవులవలె మాతృగర్భమున జన్మించడు. కాని అట్టి పరమాత్మ, అనుభవ శాలియగు ఒక సాధారణ వృద్ధ మానవ శరీరమున ప్రవేశించును. దీనినే దివ్య అవతరణయందురు. పరమాత్మ ఇప్పుడు ఆ వృద్ధ మానవునకు "ప్రజాపిత బ్రహ్మా"యని పేరిడును. మొదట శ్రీ సత్య నారాయణుని సత్యకథను వినిపించి. సత్యనారాయణ వ్రతమును (సంపూర్ణ పవిత్రతా వ్రతమును) చేయమని ఆదేశించిన ఆ వృద్ధ బ్రాహ్మణుడే 'ప్రజాపిత బ్రహ్మా'. ఈతడు పవిత్రతారూప సత్య వ్రతమును ధారణ చేసి నారాయణ పదవిని పొందిన పిమ్మట 83 జన్మలు తీసికొని, 84వ జన్మలో నిర్ధన భారతభూమిలో జన్మించును. ఆ

బ్రాహ్మణుడే ప్రజాపిత బ్రహ్మ. శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మ తనువులో దివ్య అవతరణగావించి-దివాలా తీసిన భారతదేశమును, సిరిసంపదలతో తూలతూగు పావన భారతభూమిగ లేక స్వర్గముగ మార్చును. సత్యనారాయణ కథలో తెలిపిన విధముగ కట్టెలమ్ముకొనుచూ దుర్భర జీవనమును గడుపుచున్న బోయవానితో సమానముగనున్న భారతదేశమును రత్నగర్భగ, సంపద భరితముగ మార్చును. నీటిలో మునిగిన వ్యాపారుల ఓడను ఉద్ధరించునట్లు భారత భూమిను ధ్ధరించును. ఆత్మల 84 జన్మల సత్యకథను, సత్య స్వరూప శివ పరమాత్ముని కథను మరియు శ్రీనారాయణుని ఆత్మకథను వినిపించి పతితులను పావనము చేయును. ముక్తి మరియు జీవన్ముక్తులకు అర్హులుగా చేయును. కాని శ్రీ నారాయణుని 84 జన్మల కథ, సత్య స్వరూప శివపరమాత్ముని జీవనకథ, పవిత్రతారూప సత్యవ్రత జ్ఞానము ప్రాయోపలోపమగు కారణముగ నేటికీ కేవలము వ్రతకథ అనగా వ్రత మహిమమాత్రము మిగిలిపోయినది.

## ఈ కథ ప్రాయోలోపమైనది

నేడు శ్రీ సత్యనారాయణుని కథ లభించుటలేదు. నేటికిని పలువురు శ్రీ సత్యనారాయణుని కథను వెలికితీయుటకు ప్రయాస పడుచున్నారు. కాని ఎవరికిని ప్రయోజనము సిద్ధించలేదు. ఈ వ్రతకథ ఏ పురాణమునందుండెనో ఆ పురాణమే నేడు లభించుట లేదని కొందరు అభిప్రాయపడుచున్నారు. కావున శ్రీ సత్యనారాయ ణుని కథ ప్రాయోపలోపమైనదనియర్థము.

ఈ కథా మహాత్మ్యమున శ్రీ సత్యనారాయణ వ్రతము నాచరించిన ముక్తి మరియు వైకుంఠమున సుఖప్రద ప్రాప్తియగునని వర్ణింపబడినది. సత్యరూప జ్ఞానమునెవరివ్వగలరు? జనన మరణ చక్రమున తగుల్కొని, విస్మృతి శీలురైన మానవులెవ్వరు గాని ఈ రహస్యములను వెల్లడి చేయలేదు. నరుని శ్రీ నారాయణునిగ

1 కొద్ది సం॥లకు పూర్వము గోరఖ్‌పూర్ గీతా ప్రెస్‌వారు ప్రకటించిన 'స్కందపురాణ్' హిందీ అనువాదమున మూలస్కంద పురాణమున ఈ కథ దొరకలేదని ఒప్పుకొనినారు.

2 క్రొత్త ఢిల్లీనుండి ప్రచురింపబడుచున్న 'కాదంబిని' మాసపత్రికలో 1970వ సం॥ మే నెల సంచికలో 18 నుండి 21 పేజివరకు ఒక విద్వాంసుని "సత్యనారాయణకథ-ఒక పరిశోధన" అను శీర్షికతో ముద్రింపబడినది. పై విద్వాంసుడు 1915 వ సం॥ నుండి ఈ కథపై పరిశోధన చేసి ఇందుకొరకు కొన్ని పురాణ గ్రంథములను అధ్యయనము చేసినారు. అతనికి కొంకిణీ భాషలో ఒక జీర్ణగ్రంథము లభించినది. ప్రత్యేకించి దాని అధ్యయనము చేయుగ అంత్యములో "స్కంద పురాణమునందలి పూర్వఖండ"మని వ్రాయబడిన సమాప్తమైనది. అతని కథనము ప్రకారము "స్కన్న" శబ్దమునకు పోగొట్టుకున్నది. మరల లభించునన్న ఆశ లేదని అర్థము. అతడు మరియు దానిని వివరించుచూ 'స్కన్న పురాణము' పూర్వఖండమనునది క్రమముగ, ముద్రణాలయమున శబ్దములను జోడించు 'కంపోజిటర్' పొరపాటుచే స్కంద పురాణము దేవాఖండమని ముద్రించబడి యుండవచ్చుననియు అంతేగాక స్కంద పురాణమున ఇట్టి కథ(సత్యనారాయణ కథ) లేదని తీర్మానించినాడు. కావున రచయిత స్పష్టీకరించిన విధముగ ఒప్పుకొనినచో స్కాంధ పురాణమున ఈ కథ లభించదని నిర్ధారణయగుచున్నది. నేడు ప్రపంచములో నున్నది వ్రతకథ (వ్రతము చేసినవారి కథ) కాని, అది కూడ సత్యనారాయణుని సత్యకథ కాదని స్పష్టమగుచున్నది.

మార్చు సత్య స్వరూప పరమాత్మ మాత్రమే[1]. ఈ జ్ఞానము నివ్వగల్గును. అతడే సత్యప్రద (పవిత్రతావ్రత' మునకు శిక్షణమొసంగి మానవుని మాధవునిగ లేక నరుని నారాయణునిగా రూపొందించు పురుషార్థమును చేయించగలరు. కావున పూర్వోక్త రీతిగ సత్యయు గారంభమునుండి కలియుగాంతము వరకును ఇవ్వబడిన సంక్షిప్త చరిత్రను మరియు కలియుగాంతమున జరిగిన సత్య స్వరూప పరమాత్ముని దివ్య అవతరణ వృత్తాంతము సార రూపమున తెలుపబడినది. ఇది స్వయముగ భగవంతుడు వినిపించిన సత్యకథ. శివ పరమాత్మ ప్రజాపిత బ్రహ్మ ముఖముద్వార ఈ గుహ్య రహస్యములను వర్తమాన సంధి కాలమున బోధించినారు.

## ఈ కథ ద్వారా సర్వ సుఖముల ప్రాప్తి ఎట్లు సిద్ధించును

పూర్వోక్త రీతిగ నాలుగు లేక ఐదు యుగముల వృత్తాంతము మనుష్యాత్మల జన్మ పునర్జన్మల వృత్తాంతమును మరియు పరమపిత పరమాత్ముని దివ్య అవతరణ వృత్తాంతము తెలిసికొనుటచేత మానవులకు శాంతి మరియు సర్వసుఖముల ప్రాప్తి ఎట్లు కలుగునను ప్రశ్న ఉదయించుచున్నది.

దీనికి సమాధానమునన్వేషించుటకు ప్రయత్నించిన, ఈ స్మృతి కలుగును-"నేను ఆత్మను. సత్యయుగమున నేను దేవపదవిని పొందతిని. శ్రీ లక్ష్మీనారాయణుల రాజ్యమునందు, నేను సత్వగుణ ప్రధానుడనై సంపూర్ణ పవిత్రుడనై, దైవీగుణముల న్నింటిని ధారణ చేసి, జీవన్ముక్తుడనైయుంటిని. తదుపరి త్రేతా యుగమున దివ్యత్వములోని రెండు కళలు తగ్గెను. ద్వాపర యుగము నుండి క్రమక్రమముగ కామక్రోధాలోభమోహ అహంకారములు, అలసత్వము, ఈర్ష్య, ద్వేషము మొ॥ వికారములకు వశీభూతుడనై వర్తమాన

పతిత స్థితికి చేరినాను. దేహాభిమాన కారణముగ ఇట్టి స్థితి చేకూరినది. దేహాభిమాన కారణముగనే రాగద్వేషాది వికారములు పుట్టుచున్నవి కదా! ఇప్పుడ ప్రపంచ మొత్తము తమో ప్రధానమై పతనావస్థకు చేరినది కదా! ఈ అవస్థను తొలగించి, నరులను శ్రీ నారాయణులుగ మార్చుటకును, తమో ప్రాధాన్యము గల కలియుగ స్థానమును, సత్వ ప్రధాన సత్యయుగ పునఃస్థాపన కొరకు పరమపిత శివ పరమాత్మ ప్రజాపిత బ్రహ్మ తనువులో ప్రవేశించినాడు కదా! అతడు మన కళ్యాణము కొరకే పవిత్రులు యోగయుక్తులకండని ఆదేశించినారు. కావున ఇప్పుడు నేను పవిత్రతారూప వ్రతమును పట్టవలసియున్నది. జ్ఞానరూప ప్రసాదమును తప్పక స్వీకరింపవలసి యున్నది. మరియు యోగ యుక్తుడను కావలసియున్నది. ఇక ఏ మాత్రము ఆలస్యము చేయరాదు. అవహేళన చేయరాదు. ఇక కొద్దికాలమునందే మన, ధన ధాన్య సంపదలన్నియు, ఆకులలము లుగ మారనున్నవి. పాపమయ సంసారమనెడి ఓడ నడి సముద్ర మున మునగనున్నది. పాపబుద్ధిగల మానవులు, స్వహస్తములతో మానవ వంశ మహా వినాశమునకై, ఆటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు, లేసర్ మారణాయుధములు మొదలగు మహా వినాశ కాస్త్రములను తయారు చేసినారు కదా!"

ఈ విధమగు స్మృతి లభించుటవలన మానవులు స్వస్వరూపమున స్థితులు కాగలరు. అనన్య ప్రీతితో శివ పరమాత్మని పైమనసును జోడించగలరు. జితేంద్రియులు కాగలరు. జ్ఞానరూప ప్రసాదములు ప్రాప్తిచేసికొనగలరు. ఆహార వ్యవహారాదులలో పరిశుద్ధతయను వ్రతదీక్షను స్వీకరించగలరు. తీవ్ర పురుషార్థ పరులగుదురు. తత్ఫలితముగ దృఢ నిశ్చయము కల్గును. జ్ఞానాగ్నిలో పూర్వ వికర్మలు దగ్ధమగును. వర్తమాన జీవితమున పరిపూర్ణ శాంతి, ఆనందములు లభించును. ఈశ్వరీయ జన్మసిద్ధ అధికారము లగు ముక్తిజీవన్ముక్తుల ప్రాప్తియగును. ఈ కారణముగ నేటికి,

సత్యనారాయణ వ్రతము చేయువారు హర్షోల్లాసములతో ఆడుచు పాడుచుందురు. సత్యనారాయణుని సత్యకథను వినువారు మనోవాక్కాయ కర్మలలో పరిశుద్ధులగుదురు. శ్రీ నారాయణ సములగుటకు పురుషార్థము చేయుదురు. మరియు అట్టి జనులకు ప్రపంచమంతట హర్షోల్లాసములే కదా!

## నరుని శ్రీనారాయణునిగ పరివర్తచేయు శ్రేష్ఠ వ్రతము

భక్తజనులు దేవాలయములకు పోయి, శ్రీ లక్ష్మీనారాయణుల ఎదుట మోకరిల్లి, ' ఓ స్వామీ! తమరు సర్వగుణ సంపన్నులు, షోడశ కళాపరిపూర్ణులు, సంపూర్ణ నిర్వికారులు, మర్యాదా పురుషోత్తములు, అహింసా ధర్మపరాయణులు" మొదలగు వాక్యములతో స్తుతిచేయు చుందురు. కాని ఎవరి మనస్సు నందైనను, "శ్రీ లక్ష్మీ మరియు శ్రీ నారాయణులు కూడ మనవలె కాళ్ళు చేతులు కన్నులు కలిగిన సాకారులే కదా! కాని వారేమో పూజ్యులు, మనము పూజ్యులముకాదు. ఈ అంతరమెందులకు?" మానవులు ఈ ప్రశ్నపై విచారసాగరమధన చేసిన, నారాయణుడు సర్వగుణ సంపన్నుడు, నిర్వికారి. కాని నేటి మానవులు ఆసురీగుణ సంపన్నులు, వికారులైయున్నారు. కావున నేనుకూడ పూజ్యుడనగుటకు దైవీ గుణములను ధారణచేసి సంపూర్ణ నిర్వికారినగుటకు తప్పక పురుషార్థము చేయవలెను." అని నిశ్చయమునకు వచ్చును. కాని నేటి మానవులు దేవాలయములకు పోయి, దేవతలముందు మోకరిల్లుచూ, "ఓ ప్రభూ! నేను నీచుడను, పతితుడను, పాపకార్యములను చేసినవాడను. వికారినై, అశాంతి లోనున్నానను. నేని మీ దాసుడను, నన్ను కరుణించి కాపాడుము" అని ప్రార్థించుచుందురు. సత్య స్వరూప పరమాత్ముడిట్లు పలుకు చున్నాడు. "ఓ వత్సా! మొదట నీపై నీవు దయాదూపుకొనుచూ నిర్వికారివి కమ్ము" అని ఆదేశించు చున్నాడు.

ఇప్పుడిట్టి ప్రశ్న పరంపర ఉదయించుచున్నది. మానవుడు

నిర్వికారి ఎట్లు కాగల్గును? అతడు శ్రీ నారాయణ పదవినెట్లు పొందగల్గును? అతని దృష్టి వృత్తి ఎట్లు పవిత్రము కాగల్గును? కమలపుష్ప సమానముగ అతడెట్లు జీవించును? పౌర్ణమినాటి చంద్రునివలె షోడశ కళలతో ఎట్లు ప్రకాలశింపగల్గును?

ఈ ప్రశ్నల సమాధానము కొరకు, సత్యయుగ ఆరంభము నుండి కలియుగ అంతము వరకు "శ్రీ సత్యనారాయణుని కథ" వ్రాయబడినది. "కావున నేను సత్యయుగమున సర్వగుణ సంపన్నుడను, మర్యాదా పురుషోత్తముడను, అహింసా ధర్మపరాయణులైన సూర్యవంశపు దేవతను, మరియు త్రేతాయుగమున 14 కళలతో కూడిన దివ్య గుణ సంపన్నుడను. నిర్వికారుడను. కాని నేనే ద్వాపర యుగమునుండి దేహాభిమానినైతిని, పూజ్యదేవతా పదవినుండి పూజారినైతిని. నా నిర్వికార జీవనము నేడు వికార జీవనమైనది. మిగిలిన 8 కళలు కూడ క్షీణించుచుండుట వలన కలియుగాంతమున వికారినైనాను. ఇప్పుడు నా జ్యోతి స్వరూప ఆత్మ మరల సర్వగుణ సంపన్నముగ, పావనముగ రూపొందించు కొనవలెను అని మనన చింతన చేయవలెను. ఇప్పుడు కలి యుగము సమాప్తము కానున్నది. త్వరలో సత్యయుగము రానున్నది.

:- ఓం శాంతి :-

# ఆధ్యాత్మిక జాగృతి కలిగించే
## మా ప్రచురణలు

- ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శిని
- జ్ఞాన రాజయోగముల సప్తపది
- నేటి కోసం మేటి సంకల్పం
- భగవద్గీత యదార్ధ సందేశము
- పవిత్ర యోగి జీవితము
- ఆత్మ-పరమాత్మలను తెలుసుకొనుట
- శివ-శంకరులలో తారతమ్యము
- అమూల్య జ్ఞాన రత్నములు
- సహజ రాజ యోగము-నిర్వికల్ప సమాధి
- కర్మల గుహ్య రహస్యము
- సహజ రాజ యోగము
- ఆత్మ మూడు కాలముల కథ
- మృత్యువుపై విజయము
- జీవితమును వజ్రతుల్యంగా చేసికొనుట ఎట్లు?
- విషయ వికారాలనెలా జయించాలి?
- పరమాత్మ పరిచయము
- సంస్థ పరిచయము
- ప్రజాపిత బ్రహ్మ జీవన గాథ
- పరమాత్మ సాక్షాత్కారము
- ధనం సంపాదించండి, కానీ ఎలా?
- విద్యార్థులూ! వీటిని ఆచరించండి.
- యువజనులారా మేల్కొనండి
- ఓ మాతా, నీవిపుడు జగన్మాతవుకా
- శాంతి


**ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము**

డో.నెం. 11-8-1, సుబ్బరామయ్య స్కూల్ దగ్గర, విజయవాడ-520 001,